APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/19-21

V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

సంపుటి : 6 సంచిక : 308 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 16-05-2020 శనివారం పేజీలు :4 వెల : రూ.3/-

ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

(విన్యూస్, అమరావతి) : ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. రాజధాని భూములను పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలన్న నిర్ణయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాజధాని బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)లో మార్పులు చేస్తూ గృహ నిర్మాణ జోన్ (ఆర్-5 జోన్)పై ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను నాలుగు వారాల పాటు హైకోర్టు సస్పెండ్ చేసింది. తదుపరి విచారణను జూన్ 17కు వాయిదా వేసింది. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో మార్పు చేయాలంటే ప్రజాభిప్రాయ సేకరణ తప్పనిసరి అని పిటిషనర్ వాదించారు. స్థానిక సంస్థలు, గ్రామ కమిటీల అభిప్రాయాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రభుత్వ ఉత్తర్వులను సస్పెండ్ చేసింది.

ఏమిటీ ఆర్5 జోన్?

రాజధాని బృహత్ ప్రణాళిక ప్రకారం ఇప్పటి వరకు 4 నివాస జోన్లు ఉండేవి. మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిలో ఇంతవరకు ఆర్-1 (ప్రస్తుత గ్రామాలు), ఆర్-2 (తక్కువ సాంద్రత గృహాలు), ఆర్-3 (తక్కువ నుంచి మధ్యస్థాయి సాంద్రత కలిగిన గృహాలు), ఆర్-4 (హైడెన్సిటీ జోన్) పేర్లతో 4 రకాల నివాస జోన్లు ఉండేవి. అయితే, రాజధానిలోని కృష్ణాయపాలెం, వెంకటపాలెం, నిడమర్రు, కురగల్లు, మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలోని 967.25 ఎకరాలను నివాస ప్రాంతాలుగా బదలాయిస్తూ ఇటీవలే ప్రకటన చేసింది. అందులోని 900.97 ఎకరాలను ఆర్-5 జోన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై అమరావతి రైతులు హైకోర్టును ఆశ్రయించారు.

రైలు ట్రాకుల మీద నిద్రపోతుంటే ఎలా ఆపగలం? సుప్రీం కోర్టు

(దిల్లీ) : దేశవ్యాప్తంగా స్వస్థలాలకు తరలివెళ్తున్న వలస కార్మికులను ఆపడం లేదా పరిస్థితిని సమీక్షించడం తమ వల్ల సాధ్యం కాదని సుప్రీం కోర్టు తెలిపింది. దీనిపై ప్రభుత్వమే సరైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లో చిక్కుకుపోయిన కార్మికులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసేలా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ని విచారించేందుకు కోర్టు నిరాకరించింది. దీనిపై జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది.

దీనిపై కేంద్రం తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. వలస కూలీలంతా తమ స్వస్థలాలకు చేరేందుకు ప్రయాణ సౌకర్యం కల్పించామని కోర్టుకు తెలిపారు. అయితే, వారి వంతు వచ్చే వరకు వేచి చూడాల్సి ఉంటుందని వివరించారు. అలా కాకుండా కూలీలు కాలినడకన బయలుదేరితే ప్రభుత్వం ఏమీ చేయలేదని స్పష్టం చేశారు. బలవంతంగా వారిని ఆపేందుకు ప్రయత్నిస్తే ప్రతికూల పరిణామాలు తలెత్తే అవకాశం ఉందన్నారు. వివిధ రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం



ప్రతి ఒక్కరికీ తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వస్తుందని వివరించారు. ఈ విచారణ సందర్భంగా వివిధ సందర్భాల్లో వలస కూలీలు మరణించిన ఉదంతాల్ని పిటిషనర్ వ్యాజ్యంలో ప్రస్తావించారు. కొందరు కూలీలు కిలోమీటర్ల కొద్దీ నడిచి, ట్రాకుల మీద నిద్రపోయి, ఘోర రైలు ప్రమాదానికి గురైన విషయాన్ని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. రైల్వే ట్రాకుల మీద నిద్రపోతుంటే ఆ ప్రమాదాన్ని ఎలా ఆపగలం? అంటూ సందేహం వ్యక్తం చేసింది. దీనిపై రాష్ట్రాలే సరైన కార్యాచరణతో ముందుకు సాగాలని హితవు పలికింది.

లాక్‌డౌన్ కారణంగా వ్యాపార కార్యకలాపాలు నిలిచిపోవడంతో వలస కూలీలకు పని లేకుండా పోయింది. దాంతో వారు నగరాల్లో ఉండలేక సొంతూరు దారి పట్టారు. వందల కిలోమీటర్లు నడుచుకుంటూ ప్రమాదాల బారిన పడుతూ, ప్రాణాలు కోల్పోతున్నారు. వారిని సొంత రాష్ట్రాలకు చేర్చడానికి కేంద్రం శ్రామిక రైళ్లను నడుపుతున్నా.. వారి నడక మాత్రం ఆగడం లేదు.

ఏపీలో 2157 కి చేరిన కరోనా కేసులు

(విన్యూస్, అమరావతి) : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో నిర్వహించిన కొవిడ్ పరీక్షల్లో 57 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్టు వైద్య ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల సంఖ్య 2157 కి చేరింది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 1252 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం కొవిడ్ ఆసుపత్రుల్లో 857 మంది చికిత్స పొందుతున్నారు. కరోనాతో రాష్ట్రంలో ఇప్పటి వరకు 48 మంది మృత్యువాత పడ్డారు. గడిచిన 24 గంటల్లో ఎలాంటి కొవిడ్ మరణాలు సంభవించలేదు.

రైతు భరోసా పథకం ప్రారంభించిన సీఎం జగన్

(విన్యూస్, అమరావతి) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన 'వైఎస్సార్ రైతు భరోసా' పీఎం కిసాన్' పథకం ప్రారంభమైంది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి తొలి విడతగా రూ.7,500 ఖాతాలో జమ కానున్నాయి. పథకం ప్రారంభం సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పథకానికి శ్రీకారం చుట్టడం బాధగా ఉందన్నారు. కరోనా పరిస్థితుల కారణంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసాను ప్రారంభిస్తున్నాం అని చెప్పారు.

రాష్ట్రంలోని 49 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా ఈ పథకాన్ని రూపొందించామని తెలిపారు. సాధారణ పరిస్థితులు ఉంటే రైతులతో కలిసి భారీ సభలో ఈ కార్యక్రమం నిర్వహించేవాళ్లమని సీఎం అన్నారు. రైతులు, రైతు కూలీలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు ఎంత చేసినా తక్కువే అని అభిప్రాయపడ్డారు. వ్యవసాయానికి పెట్టుబడి కోసం రైతులు ఇబ్బంది పడకూడదని, పెట్టుబడి సాయం అందించేందుకే రైతు భరోసా కింద రూ.13500 ఏటా అందిస్తున్నాని స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రూ. 12500 చొప్పున నాలుగేళ్లు ఇస్తామని చెప్పినా.. రూ.13,500 చొప్పున ఐదేళ్లపాటు ఇస్తామని ప్రకటించారు.

నగదు బదిలీ కాకుంటే 1902 కాల్

'గతేడాది రూ.6350 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాం. రైతు భరోసా కింద రూ.5500 నగదు రైతుల అకౌంట్‌లో జమ అవుతాయి. ఏప్రిల్‌లో 2వేలు ఇచ్చాం.. ఇప్పుడు రూ.5500 ఇస్తున్నాం. కౌలు రైతులు, అటవీ భూములు, అసైన్డ్ భూములు సాగు చేస్తున్నవారికి రూ.7500 అందజేస్తాం. అక్టోబర్‌లో 4వేలు, వచ్చే సంక్రాంతికి మరో 2వేలు అందజేస్తాం. రైతు భరోసా కింద మొత్తం రూ.13,500 రైతులకు అందిస్తాం. పార్టీలకతీతంగా రైతులందరికీ పెట్టుబడి సాయం అందిస్తున్నాం. గ్రామ సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితా ఉంచుతున్నాం. ఎవరైనా పేరు లేకపోతే నమోదు చేయించుకునే అవకాశం కల్పించాం. రైతులకు మేలు చేయాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. నగదు బదిలీ కాకుంటే 1902 కాల్ సెంటర్‌కు రైతులు ఫోన్ చేయొచ్చు' అని తెలిపారు.

రైతుల ఖాతాల్లో రూ.2,800 కోట్లు జమ

సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ఈ పథకం ద్వారా రైతులు, అర్హులైన కౌలుదార్లు, సాగుదార్లకు నగదు జమ చేయడం

ఇది రెండోసారి. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.13,500 చొప్పున వరుసగా రైతులకు రెండో ఏడాది అందిస్తున్నారు. ఈసారి దాదాపు 49,43,590కిపైగా రైతు కుటుంబాలకు తొలివిడతగా నేడు రూ.2,800 కోట్ల మొత్తం వారి ఖాతాల్లో జమ కానుంది. కాగా, తొలివిడత కిందే గత నెలలో రూ.2 వేల చొప్పున రూ. 875 కోట్లు జమ చేసింది. గత ఏడాది కన్నా ఈసారి లబ్ధి పొందే రైతు కుటుంబాల సంఖ్య 2.74 లక్షలు అధికం.

మే 30న రైతు భరోసా కేంద్రాలు ప్రారంభం..

రాష్ట్రంలో 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. మే 30న రైతు భరోసా కేంద్రాలను ప్రారంభిస్తాం. ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటాయి. రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది అందుబాటులో ఉంటారు. వ్యవసాయానికి సంబంధించిన సలహాలను ఆర్‌బీకే ద్వారా అందిస్తాం. భూసార పరీక్షలు కూడా రైతు భరోసా కేంద్రాల నుంచే చేస్తాం. రైతు భరోసా కేంద్రంలో 3 రకాల ల్యాబ్‌లను కూడా అందుబాటులోకి తెస్తాం. జిల్లా, నియోజకవర్గ, రైతు భరోసా కేంద్రాల్లో ల్యాబ్‌లు ఉంటాయి. ఈ-క్రాపింగ్ ద్వారా పంట రుణాలను ఇప్పించేలా చర్యలు తీసుకుంటాం. గిట్టుబాటు ధర కల్పించడంలో కూడా ఆర్‌బీకేలు కీలక పాత్ర పోషిస్తాయి. వ్యవసాయం, రైతు భరోసా కేంద్రాలకు ప్రత్యేకంగా జాయింట్ కలెక్టర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. రైతులకు నష్టం లేకుండా కౌలు చట్టాన్ని తీసుకొచ్చాం. వైఎస్ఆర్ పంటల బీమా పథకాన్ని కూడా ఇదివరకే ప్రారంభించాం.

మా కష్టాలు తీరాయి: రైతులు

సీఎం జగన్‌తో వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. 'వైఎస్ఆర్ ఎప్పుడూ రైతుల కోసమే తపించే వారు. రైతుల కోసం వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చారు. గతంలో పెట్టుబడి సాయంలేక అప్పులు చేసేవాళ్లం. ఇప్పుడు రైతు భరోసాతో మా కష్టాలు తీరాయి. అమ్మ ఒడి ద్వారా మా పిల్లలు మంచి చదువులు చదువుతున్నారు. పేదల కోసం ఇన్ని పథకాలు ఇచ్చిన మీకు ధన్యవాదాలు. కరోనా సమయంలో కూడా రైతులకు ప్రభుత్వం అండగా నిలిచింది. పంటలు దళారుల పాలు కాకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. రైతు భరోసా కేంద్రాలతో మాకు ఎంతో మేలు చేస్తాయి' అని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో వ్యవసాయ స్వరూపం మారబోతోంది: మంత్రి కురసాల

(విన్యూస్, అమరావతి) : అర్హత ఉన్న ఏ రైతుకు కూడా అన్యాయం జరగకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. రైతు భరోసాలో పేర్ల నమోదుకు అర్హత ఉన్న రైతులు జూన్ 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరోనా నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు కష్టంగా ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ రైతు భరోసాను రెండో సంవత్సరం అందించామన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో ఈ పథకం ప్రారంభించగా.. ఈసారి 49 లక్షల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. అన్ని గ్రామ సచివాలయాల్లో లబ్దిదారుల పేర్లు ఉంచుతున్నామని.. గత ప్రభుత్వం లాగా కేవలం సొంత పార్టీ వారికి మాత్రమే లబ్ది చేకూర్చట్లేదని స్పష్టం చేశారు. కౌలు రైతులకు సైతం రాష్ట్ర ప్రభుత్వం 7500 చెల్లిస్తుందన్నారు. ఈ ఒక్క రోజే 2800 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు.

"లాక్‌డౌన్ ఉన్నప్పటికీ రూ.1500 కోట్ల వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశాం. మొక్కజొన్న, పసుపు, టమాట సహా 2లక్షల టన్నులకు పైగా మొక్కజొన్న, 53 వేల టన్నుల జొన్నలు, 80వేల టన్నుల కందులను రైతుల నుంచి కొనుగోలు చేశాం. బత్తాయి

కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. రోజుకు 500 టన్నుల బత్తాయి కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నాం. త్వరలో అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డులు ఏర్పాటు చేయబోతున్నాం. అదే విధంగా ఈనెల 30న రైతు భరోసా కేంద్రాలను సీఎం జగన్ ప్రారంభిస్తారు. మొత్తంగా 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు కాబోతున్నాయని, వీటితో రాష్ట్రంలో వ్యవసాయ స్వరూపం మారబోతోంది. ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో ఆర్‌బీకేలు కొనుగోలు కేంద్రాలుగా మారనున్నాయని కన్నబాబు వ్యాఖ్యానించారు.

పాలనలో భాగంగానే భూములు అమ్మకాలు: మంత్రి మోపిదేవి

(విన్యూస్, అమరావతి) : ప్రభుత్వ స్థలాలు అమ్మడం ఇవాళ కొత్తేమీ కాదని.. భూముల అమ్మకాలు పరిపాలనలో భాగమేనని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ తెలిపారు. అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో భూములు విక్రయించలేదా? అని విపక్షాలను ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుపయోగంగా ఉన్న ఖాళీ భూములను విక్రయించి ప్రజల కోసం ఖర్చు పెట్టడం తప్పా? అని నిలదీశారు. భూములు అమ్మడం సీఎం జగన్ హయాంలో మొదలైనట్లుగా ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరికాదని మోపిదేవి మండిపడ్డారు.

రైతు భరోసా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 49.56 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని మంత్రి మోపిదేవి వెంకటరమణ తెలిపారు. వైకాపా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సకాలంలో పంట వేసుకోవడం నుంచి అమ్ముకునే వరకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మోపిదేవి భరోసా ఇచ్చారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నట్లు చెప్పారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు

గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రైతు భరోసా కింద 4.52 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ పథకం కింద విడుదల చేసిన రూ.250 కోట్లను ఇవాళ సాయంత్రం లోగా రైతుల ఖాతాల్లో జమచేస్తామని మంత్రి వివరించారు.

వ్యవసాయ, మౌలిక రంగాలకు రూ.లక్షకోట్లు: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్

దిల్లీ: వ్యవసాయ రంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అలాగే మత్స్యకారులకు ప్రయోజనం కలిగేలా మత్స్య సంపద యోజన తీసుకొస్తున్నామని తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్ పథకం మూడో విడత ప్యాకేజీలో భాగంగా వ్యవసాయం, అనుబంధ రంగాలైన మత్స్య, డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని శుక్రవారం ప్యాకేజీ ప్రకటించారు. 11 అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్యాకేజీని ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

వ్యవసాయ మౌలికానికి ? లక్ష కోట్లు

లాక్‌డౌన్ సమయంలో రూ.74,300 కోట్ల విలువైన పంట ఉత్పత్తులు కొనుగోళ్లు చేశాం. రూ.18,700 కోట్ల మేర పీఎం కిసాన్ నిధులను రైతుల ఖాతాలకు బదిలీ చేశాం. గడిచిన రెండు నెలల్లో ఫసల్ బీమా కింద రూ.6400 కోట్లు పరిహారం ఇచ్చాం. వ్యవసాయ రంగ మౌలిక సదుపాయాల అభివృద్ధికి లక్ష కోట్లు రూపాయలు కేటాయిస్తున్నాం.

2 కోట్ల మందికి ప్రయోజనం

ప్రస్తుతం పాలసేకరణ రంగం సంక్షోభం ఎదుర్కొంటోంది. లాక్‌డౌన్

సమయంలో 20 నుంచి 25 శాతం మేర పాల డిమాండ్ తగ్గింది. లాక్‌డౌన్ వల్ల ఏర్పడిన మిగులు పాలను సహకార డెయిరీల ద్వారా సేకరించాం. ఆ మేరకు రూ.4100 కోట్ల మేర ప్రయోజనం చేకూర్చాం. 2020-21 డెయిరీ కోపరేటివ్ సొసైటీలకు 2 శాతం వడ్డీ రాయితీ అందిస్తాం. దీని వల్ల 2 కోట్ల మంది పాడి రైతులకు రూ.5వేల కోట్ల మేర ప్రోత్సాహం లభిస్తుంది.

- ఆహార రంగంలోని సూక్ష్మ పరిశ్రమలకు రూ.10వేల కోట్లు కేటాయిస్తున్నాం. దేశవ్యాప్తంగా 2 లక్షల వరకు ఉన్న సూక్ష్మ, చిన్న సంస్థలకు ప్రయోజనం కలగనుంది. 2 లక్ష సంస్థలతో అనుబంధంగా ఉన్న మరిన్ని లక్షల మందికి మేలు చేకూరనుంది.
- మత్స్య సంపద యోజనకు ?20 వేల కోట్లు కేటాయిస్తున్నాం. దీనివల్ల సుమారు 55 లక్షల మంది ఉపాధి పొందనున్నారు. వ్యక్తిగత బోట్లు, మత్స్యకారులకు బీమా సదుపాయం కల్పిస్తాం. రానున్న అయిదేళ్లలో 70 లక్షల టన్నుల అదనపు మత్స్య ఉత్పత్తి సాధిస్తామని అంచనా వేస్తున్నాం.
- తేనె, పట్టు పరిశ్రమల కోసం రూ.500 కోట్లు, ఔషధ మొక్కల పెంపకానికి రూ.4వేల కోట్లు కేటాయిస్తున్నాం.
- డెయిరీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.15వేల కోట్లు కేటాయిస్తున్నాం. ఇప్పటికే దేశంలో కోటి వరకు ఆవులు, గేదెలకు జియో ట్యాగింగ్ చేశాం.

దేశంలో 82 వేలకు చేరిన కరోనా కేసులు

(దిల్లీ): భారత్‌లో కరోనా మహమ్మారి ఉగ్రరూపం కొనసాగుతోంది. కొవిడ్ బాధితుల సంఖ్య 82 వేలకు చేరువైంది. గడచిన 24 గంటల్లో 3,967 కొత్త కేసులు నమోదు కాగా, 100 మంది మృత్యువాత పడ్డారు. దీంతో మృతుల సంఖ్య 2,649కి చేరింది. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా కరోనా బాధితుల సంఖ్య 81,970కి పెరిగింది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది 27,919 మంది కోలుకుని డిశ్చార్జి కాగా, ప్రస్తుతం 51,401 మంది చికిత్స పొందుతున్నారు. అంటే ఇప్పటి వరకు దాదాపు 34.06 శాతం మంది కోలుకొని ఇళ్లకు చేరుకున్నారు.

గత 24 గంటల్లో మరణించిన 100 మందిలో.. 44 మహారాష్ట్ర, 20 గుజరాత్, 9 దిల్లీ, 8 పశ్చిమ బంగాల్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో చెరో ఐదు, రాజస్థాన్‌లో నాలుగు, తమిళనాడు, కర్ణాటకలో ఇద్దరు



చొప్పున, ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఉన్నారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా సంభవించిన మరణాల్లో అత్యధికంగా మహారాష్ట్రలో 1,019 మంది, గుజరాత్ లో 586 మంది, మధ్యప్రదేశ్‌లో 237 మంది, పశ్చిమబంగాల్‌లో 215 మంది, రాజస్థాన్‌లో 125 మంది, దిల్లీ 115 మంది, ఉత్తర్‌ప్రదేశ్‌లో 88 మంది మృతిచెందారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు సంభవించిన మరణాల్లో 70 శాతం మంది ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారే.

ఇక తెలుగురాష్ట్రాల్లోనూ వైరస్ విస్తరిస్తూనే ఉంది. తెలంగాణలో ఇప్పటి వరకు 1414 కేసులు నమోదుకాగా.. వీరిలో 34 మంది మృతిచెందారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 2205 కేసులు నిర్ధరాణ కాగా.. 48 మంది ప్రాణాలు కోల్పోయారు.

V న్యూస్

ఆహార భద్రత ప్రభుత్వాల బాధ్యత!

కరోనా 'లాక్‌డౌన్' కారణంగా ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడింది. తద్వారా ఆహార భద్రత, పౌష్టికాహార లభ్యత ప్రశ్నార్థకంగా మారాయి. ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) అయిదుగురు నిపుణులతో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ఆహార భద్రత కమిటీలో సభ్యురాలైన మధుర స్వామినాథన్– ప్రస్తుతం చెన్నైలోని ఎం.ఎస్.స్వామినాథన్ పరిశోధన కేంద్రం ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. దేశంలో వలసకూలీల సమస్య తీవ్రరూపందాల్చి, ఆహారభద్రత చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో సంక్షోభ కారణాలు, పరిష్కార మార్గాలపై మధుర స్వామినాథన్‌తో 'ఈనాడు' ప్రత్యేక ప్రతినిధి ఎం.ఎల్.నరసింహారెడ్డి ముఖాముఖి.

ఆహార భద్రత సమస్యను ఎదుర్కొనే వారి సంఖ్య రెట్టింపు అవుతుందని ప్రపంచ ఆహార కార్యక్రమం (వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం) పేర్కొంది. పేదరికం పెద్దయెత్తున విస్తరిస్తోంది. కూలీలు, కార్మికులు, స్వయం ఉపాధి, చిన్న చిన్న పనులపై ఆధారపడ్డ వర్గాలు... ఇలా అనేక రంగాల్లోని వారికి గడచిన రెండు నెలలుగా ఎలాంటి ఆదాయం లేనందున దేశంలో పేదరికం పెరుగుతోంది. వీరంతా ఆహార భద్రత సమస్యను ఎదుర్కొంటారు. కరోనాకు ముందు దేశంలో 36శాతం బాలలు పౌష్టికాహార లోపంతో ఉన్నారు. లాక్‌డౌన్‌వల్ల పౌష్టికాహార లోపాన్ని ఎదుర్కొనేవారి సంఖ్య రెట్టింపవుతుంది. భారత్‌లో వర్షాధార పంటలపై ఆధారపడిన ప్రాంతాల్లో ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగానే ఆకలి, సరైన ఆహారం లభించకపోవడం ప్రధాన సమస్యలుగా ఉంటాయి. ఈ సమయంలో వ్యవసాయేతర పనులే వారికి ఉపాధి. ప్రస్తుత పరిస్థితుల్లో వారు ఆ అవకాశాన్నీ పూర్తిగా కోల్పోయారు. ఫౌండేషన్ ఫర్ అగ్రేరియన్ స్టడీస్– 12 రాష్ట్రాల్లో తాజాగా నిర్వహించిన సర్వే ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోనూ రోజువారీ కూలిపనులు లభించలేదు. గిరిజన ప్రాంతాల్లో సమస్య మరీ అధికం.

ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదు. ప్రతి ప్రభుత్వ లక్ష్యం ఇదే కావాలి. దీనికి అవి కొన్ని పనులు చేయాలి. అన్ని గ్రామీణ కుటుంబాలకు సాధారణంగా ఇచ్చే దానికంటే రెట్టింపు బియ్యం, గోధుమలు రేషన్‌ను ఉచితంగా పంపిణీ చేయాలి. ప్రస్తుతం ఇస్తున్నది భారత వైద్య ఆరోగ్య పరిశోధన మండలి ప్రతి రోజూ తీసుకోవాలని సిఫార్సు చేసిన దాంట్లో సగం మాత్రమే. ప్రతి మనిషికి వాస్తవంగా రోజూ ఎంత మేరకు ఆహారం సరఫరా చేయాలని సూచించారో నిర్దిష్టంగా ఆ మేరకు ఇవ్వాల్సి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు ఉందా, బయోమెట్రిక్‌లో వేలిముద్రలు సరిపోతున్నాయా వంటివి చూడరాదు. అర్హులను గుర్తించడంలో లోటుపాట్ల వల్ల చాలామంది రేషన్ అందక ఇబ్బందులు పడుతున్నారు. అన్ని గ్రామీణ కుటుంబాలకు అదనంగా వంటనూనె, చక్కెర, ఉప్పు, ఆకుకూరలు సరఫరా చేయాలి. ఈ జాబితాలో సబ్బులనూ కలపాలి. పాలు, కోడిగుడ్లు, కూరగాయాల్లో కనీసం ఏదో ఒకటి లేదా రెండింటిని సరఫరా చేయాలి. జాతి అతి పెద్ద ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో– ప్రాథమిక ఆహార భద్రత కన్నా పౌష్టికాహార సరఫరా గురించే ఎక్కువగా ఆలోచించాలి. పట్టణ ప్రాంతాల్లోని వారికి నిత్యావసరాలతోపాటు వండిన ఆహారాన్నీ సరఫరా చేయాలి. పట్టణాల్లో రేషన్‌కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ– గ్రామీణ ప్రాంతాల కుటుంబాలకు ఏవైతే సరఫరా చేశారో వాటన్నింటినీ ఇవ్వాలి. కార్మికులందరూ పని దొరకని పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి సామాజిక వంటశాలలు ఏర్పాటు చేయాలి. వండిన ఆహారాన్ని సబ్సిడీ ధరలకు అందించాలి. కేరళ ఈ విషయంలో ఓ అడుగువేసింది. ఇది చాలా జాగ్రత్తగా జరగాల్సిన ప్రక్రియ. మరోవంక భౌతిక దూరాన్ని పాటించేందుకు సరైన ప్రణాళిక, సాంకేతికతను వినియోగించుకోవాలి. కనీసం ఆరు నెలలపాటు విధిగా ఈ కార్యక్రమాలన్నీ అమలు కావాలి. 'ఎఫ్‌సీఐ' వద్ద భారీగా ఆహార ధాన్యాల నిల్వలు ఉన్నాయి. కొత్త ధాన్యమూ మార్కెట్లోకి రాబోతుంది. కాబట్టి ప్రజాపంపిణీ వ్యవస్థ కింద బియ్యం, గోధుమలు సరఫరా చేయడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. దీంతోపాటు ఇతర అవసరాలు అంటే కూరగాయలు, దినుసులు వంటి అవసరాలకోసం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు లేదా జన్‌ధన్ ఖాతాలు ఉన్నవారికి, ఫించనుదారులకు నెలకు అయిదువేల నుంచి రూ.7500 వరకు నగదు బదిలీ చేయాలి.

వలస కార్మికులను వారి సొంత రాష్ట్రాలు వెనక్కి తీసుకోవాలి. అయితే దీనికి నిధులు అవసరమవుతాయి. ఈ ఆర్థిక భారాన్ని కేంద్రం భరించాలి. రాష్ట్రాలకు ఈ మేరకు అవసరమైన నిధులు ఇవ్వాలి. ఈ క్లిష్ట సమయంలో వలస కూలీలకు తమ ఇళ్లకు వెళ్లే హక్కు ఉంది. ఆర్థిక, మానసిక ఒత్తిడి ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో కుటుంబంతోనూ, సన్నిహితులతోనూ ఉండాలనుకొంటారు. దీనివల్ల కొన్ని రోజులపాటు కూలీల కొరత ఏర్పడవచ్చు. కానీ తమ గ్రామాల్లో, పట్టణాల్లో పనులు ఉండవు కాబట్టి వలస కార్మికులు అనివార్యంగా తిరిగి వస్తారు... రాక తప్పదు! ఒక ప్రాంతంనుంచి మరో ప్రాంతానికి వలస కూలీల రవాణా బాధ్యత తీసుకోవాలి. చైనా ఇదే చేసింది.

ప్రపంచవ్యాప్తంగా ఒక ఒప్పందం ఉంది. కొంత ముందస్తు నోటీసుతో (జనతా కర్ఫ్యూ సైతం మూడు రోజులుండాలి), ఇన్‌ఫెక్షన్ రేటుపై ఎక్కువ ప్రభావం లేకుండా లాక్‌డౌన్ అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేకపోవడం నివ్వెరపాటుకు గురి చేసింది. చాలామంది నిపుణులదీ ఇదే అభిప్రాయం. రాష్ట్రాలవారీగా చూసినపుడు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో సమస్య ఉంది. ఉదాహరణకు కేరళను తీసుకొందాం. గల్ఫ్‌దేశాల నుంచి లక్షల మంది తిరిగి రానున్నారు. దీనివల్ల అక్కడ వైరస్ వ్యాప్తితోపాటు ఉపాధి సైతం ప్రధాన సమస్య కానుంది. వలస వెళ్లిన ఎంతోమంది తిరిగి రావడం వల్ల వారికి ఉపాధి కల్పించడం బిహార్‌కు ఇప్పుడు అతి పెద్ద సమస్య. పర్యాటకం, వ్యాపారం, రెస్టారెంట్లపై ఆధారపడిన రాష్ట్రాలు పెద్దగా సమస్యలు ఎదుర్కొంటాయి. వ్యవసాయ ప్రధాన రాష్ట్రాల్లో ఈ సమస్య తక్కువగా ఉంటుంది. ప్రతి రాష్ట్రం స్వీయ పరిస్థితిని మదింపు వేసుకొని తగిన చర్యలు తీసుకోవడానికి సిద్ధం కావాలి.

రంజాన్ మాసంలో ఇంట్లోనే నమాజ్ చేసి కరోనా కట్టడి చేద్దాం - మంత్రి పేర్ని నాని

(విన్యూస్, మచిలీపట్నం) : ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో సర్వ మానవాళి క్షేమం కోసం ప్రార్థనలు చేయాలని, ఇంట్లోనే నమాజ్ చేసి కరోనా కట్టడిలో ప్రభుత్వానికి సహకరించాలని రాష్ట్ర రవాణా , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ముస్లిం సోదరులను అభ్యర్థించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక మల్కా పట్నం పరిసర ప్రాంతంలో లాక్డౌన్ నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న 250 మంది పేదలకు రంజాన్ తోఫా నేషనల్ గోల్డ్ బాషా ఆధ్వర్యంలో మంత్రి పేర్ని నాని చేతుల మీదుగా అందచేశారు. ఈ నెలాఖరున జరిగే రంజాన్ పండుగ రోజున ప్రతి ఒక్క ముస్లిం సోదరులు సంతోషంగా సేమియా చేసుకోవడానికి అవసరమయ్యే సేమియా , నేతి ప్యాకెట్ , పంచదార , కిస్ మిస్ , జీడిపప్పు అందచేసిన బాషా మంచి మనస్సును అల్లా దీవిస్తారని మంత్రి పేర్ని నాని అన్నారు. ఈ రంజాన్ తోఫా కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ షేక్ అచ్చాబా , 19 వ వార్డు ఇంచార్జీ బూరుగ రామారావు , షేక్ జిలాని బాషా , మాజీ కౌన్సిలర్ మేడికొండూరు మధు , తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యాన్ని రవాణా చేస్తున్న వ్యక్తులపై కొరడా ఝుళిపిస్తున్న జిల్లా పోలీసులు

గత వారం రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీలలో 245 ఎక్సైజ్ కేసులు నమోదు చేసి, 341 మందిని అరెస్టు.

(విన్యూస్, మచిలీపట్నం) : జిల్లాలో లాక్‌డౌన్ ఆంక్షలు అమలులో వున్న నేపద్యంలో అన్ని షాపులతోపాటు మద్యం దుకాణాలు మూతపడ్డాయి. అయితే కొందరు అక్రమార్కులు లాక్‌డౌన్‌ను సొమ్ముచేసుకోవలని చూస్తూ, అక్రమమార్గాలలో మద్యం బాటిళ్ళను పొరుగు రాష్ట్రాలగుండా జిల్లాకు తీసుకొచ్చి, ప్రజలకు అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకోవాలని చూస్తున్నారు. ఇలా ప్రభుత్వాదాయానికి గండికొట్టి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై ఉక్కుపాదం మోపాలని జిల్లా యస్పీ శ్రీ రవీంద్రనాథ్ బాబు ఐ.పి.యస్., గారు ఇచ్చిన ఆదేశాలమేరకు సరిహద్దు మండలాల్లో వున్న పోలీసు సిబ్బంది కాపుకాచి మరీ మద్యందారుల తాటతీస్తున్నారు. వాహన తనిఖీలు ప్రధాన రహదారులపై వున్న చెక్‌పోస్ట్‌ల వద్దే కాకుండా డొండరోడ్లు, చిన్న రహధారులగుండా ప్రయాణించి మద్యం దారులు ప్రవేశించినా వారిని డేగకళ్ళతో పసిగట్టి, వారి భరతం పడుతున్నారు పోలీసులు. అంతేకాక జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, నాటుసారా, అక్రమ మద్యం వంటివి పక్కదారి పట్టకుండా జిల్లా యస్పీ గారు ప్రత్యేక బృందాలను, ముబైల్ పార్టీలను ఏర్పాటుచేసి, తెలంగాణా నుండి జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసేలా చెక్‌పోస్టు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 54 చెక్‌పోస్టుల ద్వారా ఎక్కడాకూడా అక్రమ మద్యం జిల్లాలోకి ప్రవేశించకుండా సిబ్బంది 24 గంటలూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. గడచిన వారం రోజుల కాలంలో పోలీసులు జరిపిన దాడులలో వివిధ వాహనాల ద్వారా మద్యం బాటిళ్ళను, నాటు సారాను, తరలిస్తూ పట్టుబడిన వారిపై మొత్తం 245 ఎక్సైజ్ కేసులు నమోదు చేసి, 341 మందిని అరెస్టు చేయగా వారివద్దనుండి 4,458 మద్యం బాటిళ్ళను, 243 లీ నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 115 దిచక్ర వాహనాలు, 10 నాలుగు చక్రాల వాహనాలను సీజ్ చేశారు. ఈరోజు జరిపిన వాహన తనిఖీలలో మొత్తం 33 ఎక్సైజ్ కేసులు నమోదు చేసి, 51 మందిని అరెస్టుచేసి, 1 లక్ష రూపాయల విలువగలిగిన 589 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుండి 17 ద్విచక్ర వాహనాలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా శుక్రవారం జరిపిన నాటుసారా దాడులలో 42 లీ నాటు సారా స్వాధీనం చేసుకుని, 4 గురిని అరెస్టు చేశారు. అక్రమ మద్యం నివారణే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని, మేము చేసే విధులకు ఆటంకం కలిగించినా ఉపేక్షించేది లేదని, అక్రమ మద్యం రవాణాకు పాల్పడినా, కొనుగోలు అమ్మకాలు జరిపినా, అలా జరిపే వారికి సహకరించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అక్రమార్జనకు పోయి పోలీసు వారి చర్యలకు గురికావద్దని జిల్లా యస్పీ రవీంద్రనాథ్ బాబు తెలిపారు.

ప్రజలు సహకరించాలి : మంత్రి పేర్ని

బట్టలు, చెప్పులు, బంగారం దుకాణాలకు నో ఛాన్స్ : ఆర్‌డిఓ

(విన్యూస్, మచిలీపట్నం) : కరోనా వ్యాప్తి నివారణకై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని రాష్ట్ర రవాణా, సమాచారశాఖా మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్‌బి అతిథి గృహంలో బందరు డివిజన్ కరోనా టాస్క్‌ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి కోవిడ్–19 నిబంధనలు, లాక్‌డౌన్ అమలు, లాక్‌డౌన్ సడలింపు పరిస్థితులపై, రెడ్‌జోన్ నిబంధనలు, ఆరెంజ్ గ్రీన్ జోన్‌లలో అమలు చేసే నిబంధనలు మంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు విక్రయించాలని , వాటి కంటే అధికధరలకు విక్రయిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యాపారులు సహకరించాలన్నారు.

బట్టలు, చెప్పులు, బంగారం దుకాణాలకు నో ఛాన్స్ : ఆర్‌డిఓ

ఈ సందర్భంగా ఆర్ డిఓ ఎన్ఎస్‌కె.ఖాజావలి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల ప్రకారం బట్టలు, చెప్పులు, బంగారం దుకాణాలకు అనుమతి లేదన్నారు. అలాగే కోవిడ్ అధికార నివేదికలు కాకుండా నిరాధార వార్తలు వ్యాపింపజేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోవిడ్ ఇన్‌స్టెంట్ ఆర్డర్ 48–ఎ ప్రకారం ఈ నెల 13వ తేదీ నుంచి పట్టణంలో అన్ని షాపులకు 1,2 నెంబరింగ్ ఇచ్చి, షాపు విడిచి షాపు మరియు రోజువిడిచి రోజు షాపులు తెరవడానికి అనుమతించినట్లు అదేవిధంగా రూరల్‌లో నెంబరింగ్ లేకుండా అన్ని షాపులు తెర చేందుకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఈ నిబంధనలకు ప్రభుత్వం కొన్ని

సవరణలు చేసిందని వాటి ప్రకారం పట్టణాల్లో బట్టలు, బంగారం, చెప్పుల షాపులు తెరవకూడదని రేపటి నుండి వీటిని క్లోజ్ చేస్తున్నట్లు తెలిపారు. 2,3 డోర్ లు కలిగియున్న ఒకేషాపునకు 1,2 నెంబర్లు తీసుకొని ప్రతి రోజు షాపు తెరుస్తున్నట్లు వ్యాపారుల నుండి ఫిర్యాదులు వస్తున్నవని అట్టి వాటిని తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నాయీబ్రాహ్మలు మాస్కులు, సర్జికల్ గ్లౌజ్‌లు తప్పనిసరిగా ధరించి తమ పనులు చేసుకోవచ్చని అన్నారు. వినియోగదారులు కూడా మాస్కులు ధరించేలా శానిటైజేషన్ పాటించాలన్నారు. కమీషనర్ ఎస్.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ధరలకంటే అధికంగా ఎవరైనా విక్రయిస్తే కంట్రోల్ రూమ్ ఫోన్‌నెం.08672–227700 నెంబరుకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చని, అట్టివాటిని తనిఖీ చేసి వ్యాపార లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. బందరు డిఎస్‌పి మహబూబ్ భాషా మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలోనే విక్రయాలు జరపాలి, మాస్కులు ధరించాలి, సామాజిక దూరం పాటించాలి, టూవీలర్ పై ఒక్కరే ఉండాలి, నిర్దేశించిన ప్రదేశాల్లోనే పార్కింగ్ చేయాలి, లాక్‌డౌన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ డి.సునీల్‌బాబు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అప్పారావు, రైతుబజారు ఇఓ అమీర్ పాల్గొన్నారు.

నిరుపేదలకు బాసటగా నిలవాలి మంత్రి పేర్ని నాని

(విన్యూస్, మచిలీపట్నం) : దశాబ్దాల కాలం నుంచి నిస్వార్థ ప్రజాసేవకులు స్వాతంత్ర్య సమరయోధులు నాయుడు నాగేశ్వరరావు కుటుంబం కరోనా కర్ఫ్యూ అమలవుతున్న సమయంలో సైతం నిరుపేదలు ఇబ్బందులకు గురికాకుండా ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా బాసటగా నిలిచి నిత్యావసరాలను పంపిణీ చేసి మానవత్వం చాటుకోవడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మచిలీపట్నం ఈడేపల్లిలోని శ్రీ సత్య సాయి సేవా సదన్ లో ఆశాజ్యోతి ఫౌండేషన్ , నాయుడు నాగేశ్వరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు నిత్యసర సరుకుల (అమృత కలశం) పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ, సంఘ సేవకులు నాయుడు నాగేశ్వరరావు కుమారులు కుమార్తెలు, మనవళ్ళు మానమరాండ్రు అదే సేవాస్ఫూర్తి నెలకొందని ప్రతిభ ఉండి చదువుకోలేని ఎందరో నిరుపేద విద్యార్థులను చదివించి ఎంతో ఉన్నత స్థితిలోనికి వారిని తీసుకువచ్చారని కొనియాడారు. వారి మాదిరిగానే ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కరోనా వైరస్ నివారణలో తమ వంతు సహాయంగా 1000 రూపాయల విలువ చేసే నిత్యావసరాల కిట్లను శ్రీ సత్య సాయి సేవ సదన్ వాలంటీర్ల ఆధ్వర్యంలో 250 మంది అర్హులైన నిరుపేదలను గుర్తించి అందచేయడం జరిగిందని మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు. కరోనా వైరస్ నివారించేందుకు కృషి చేస్తున్న పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి పేర్ని నాని అభినందనించారు. లాక్డౌన్ విధించినప్పటి నుంచి ఆశాజ్యోతి ఫౌండేషన్ , నాయుడు నాగేశ్వరావు జ్ఞాపకార్థం ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టామని ఈ వితరణ కార్యక్రమానికి ముఖ్య కారకులు తమ సోదరుడు నాయుడు రవీంద్రనాథ్ అని అలాగే మిగతా కుటుంబ సభ్యుల సహాయ సహకారంతో ఈ కార్యక్రమానికి పూనుకున్నట్లు నాయుడు కాశీ విశ్వేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్ , పింగళి గోవిందరావు, పి.ఆంజనేయకుమార్, కొమరగిరి చంద్రశేఖర్, హెచ్ విఠల్ , నాయుడు లక్ష్మీ నారాయణ, నాయుడు వెంకట రమణ, తోట రఘుకాంత్ (చిన్నా), తదితరులు పాల్గొన్నారు.

దదళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన

(విన్యూస్, మచిలీపట్నం) : డి హెచ్ పి ఎస్ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భోగి సి పేట ఎర్రం శెట్టి నాగేశ్వరరావు కుమారుడు సాయి హత్యను ఖండిస్తూ పట్టణములోని దళిత సంఘాలు అన్ని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెల్లి సంఘ అధ్యక్షులు కర పా టి సత్యనారాయణ అధ్యక్షత వహించారు డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి లింగం పిలిప్పు మాట్లాడుతూ ఈ హత్యను దళిత హక్కుల పోరాట సమితి తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితులు మైనారిటీలు గిరిజనులు బడుగు బలహీన వర్గాల పై దాడులను ఆపలేకపోతున్నా రన్నారు ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలన్నారు దోషులను కఠినంగా శిక్షించి ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీ లన్ని ఆ కుటుంబానికి సమకూర్చాలి అన్నారు రాష్ట్ర దళిత నాయకుడు మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కేసు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లోనికి తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దళిత జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు జక్కుల ఆనందబాబు మాట్లాడుతూ ఈ కేసులోని దోషులకు శిక్ష పడే వరకు అన్ని దళిత సంఘాలు ఐక్యమత్యంగా ఉద్యమించాలన్నారు దళిత నాయకులు మతే నాగరాజు మాట్లాడుతూ సాయి తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్నారు కెవిపిఎస్ సిఐటియు నాయకులు బుర్రా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇది చాలా దురదృష్టకరమైన పరిణామం అన్నారు ఆ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలన్నారు రెల్లి సంఘ నాయకులు కోన అప్పారావు మాట్లాడుతూ దళిత సంఘాలు ఏ పిలుపునిచ్చిన మనం సహకరించాలన్నారు దళిత ఉద్యోగ సంఘ నాయకులు కర్ర సునీల్ మాట్లాడుతూ మా సంఘం తరపున ఆ కుటుంబానికి అండగా ఉంటామన్నారు దళిత సంఘం నాయకులు బేతపూడి రవి మద్దాల కృష్ణ కుమార్ రెల్లిసంఘ నాయకులు విజయ్ దుర్గా ప్రసాదు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వలసకూలీలు నడచి వెళ్లవద్దు- ఆర్ డివో

(విన్యూస్, మచిలీపట్నం) : ఒరిస్సాకు చెందిన వలసకూలీలను బస్సులలో వారి స్వరాష్ట్రానికి పంపినట్లు బందరు ఆర్ డివో ఎన్ఎస్‌కె. ఖాజావలి వెల్లడించారు. శుక్రవారం స్థానిక తహసిల్దారు కార్యాలయం వద్ద ఒరిస్సాకు వెళ్లే బస్సుకు ఆర్ డివో పచ్చజెండా ఊపి వలస కూలీలను సాగనంపారు. ఈ సందర్భంగా ఆర్ డివో మాట్లాడుతూ బందరు డివిజన్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 1600 మంది వలస కూలీలు వివిధ ఉపాధి పనుల నిమిత్తమై వచ్చి లాక్‌డౌన్ కారణంగా ఇక్కడే చిక్కుకుపోయారని అన్నారు. వీరిలో మహారాష్ట్ర, రాజస్థాన్ జార్ఖండ్, తమిళనాడు రాష్ట్రానికి చెందిన సుమారు 400 మందిని రైళ్లు, బస్సులలో ఇప్పటికే వారి స్వరాష్ట్రాలకు పంపినట్లు తెలిపారు. స్థానికంగా పనుల నిమిత్తమై వచ్చిన ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 44 మంది వసలకూలీలను మచిలీపట్నం నుండి ఒక బస్సులో మరియు మొవ్వ నుండి 72 మంది వలసకూలీలను రెండు బస్సులలో ఈరోజు వారి స్వరాష్ట్రానికి పంపినట్లు ఆర్ డివో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన వలసకూలీలు వారి వారి రాష్ట్రాలకు జిల్లాయంత్రాంగం పంపుతున్నదని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ఎవ్వరు నడిచి వెళ్లనవసరం లేదని బస్సులు, రైళ్లు ఏర్పాటు చేసి పంపుతామన్నారు. గత రాత్రి కొంత మంది ఒరిస్సాకు చెందిన వారు నడిచి వెళ్లడానికి సిద్ధంకాగా పోలీసు, రెవిన్యూ అధికారులు వారితో మాట్లాడి వెంటనే ఈరోజు బస్సులు పెట్టి పంపినట్లు తెలిపారు. ఇంకా ఎవరైన రిజిస్ట్రేషన్ చేయకపోతే వెంటనే వారి వారి మండల తహసిల్దార్ల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆర్ డివో తెలిపారు.

కోవిడ్ –19 లాక్‌డౌన్ నిబంధనలు ప్రకారం పట్టణ ప్రాంతాల్లో కొన్ని షరతులతో అన్ని దుకాణాలు తెరవడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని అదే విధంగా మచిలీపట్నంలో కూడా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు షాపు విడిచి షాపు, రోజు విడిచి రోజు అన్ని షాపులు తెరవడానికి అవకాశం కల్పించామన్నారు. పాలు, పండ్లు విక్రయాలు ఉదయం 6 నుండి 11 గంటల వరకే అవకాశం ఉంటుందన్నారు. బందరు డిఎస్‌పి మహబూబ్‌బాషా, ట్రైనీ డిఎస్‌పి శ్రావణి, బందరు తహసిల్దారు డి. సునీల్ బాబు, సిఐ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు, దివ్యాంగులకు ఆహార పొట్లాలు పంపిణీ

(విన్యూస్, భద్రాద్రికొత్తగూడెం): భారతీయ జనతాపార్టీ వారి ఆధ్వర్యంలో భారత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడి జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆ సందర్భంగా నెహ్రూ బస్తి సన్యాసి బసీలోఉన్నటువంటి వృద్ధులు దివ్యాంగులు చెవిటి మూగ వారికి భోజన ఆహార పొట్లములను అందించడం జరిగినది ఈ సందర్భంగా భాజాపా సీనియర్ నాయకులు గుమలాపురం సత్యనారాయణ మాట్లాడుతూ మన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశానుసారము బీదవారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహాయం చేయాలని.సూచన మేరకు ఈరోజు కిషన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా భోజనము పొట్లాలు 80 మందికి అందించడం జరిగింది ఈ సేవా కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత రైతు భరోసా సొమ్ము రైతుల ఖాతాల్లో జమ కావడంతో అన్ని చోట్ల హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

(విన్యూస్, పెడన రూరల్) : పెడన మండలంలోని పెనుమల్లి గ్రామంలో పెడన నియోజకవర్గ శాసనసభ్యులు "జోగి రమేష్" ఆదేశాల మేరకు పెడన మార్కెట్ యార్డ్ చైర్మన్ గరికపాటి చారుమతి నాయుడు ఆధ్వర్యంలో రెండవ విడత రైతు భరోసా సొమ్ము రైతుల ఖాతాల్లో

జమ కావడంతో ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి రైతన్నలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పెడన మండల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

గోళ్లముడిపాడు లో మురుగు సమస్యకు పరిష్కారం

(విన్యూస్ , పొన్నూరు) : పొన్నూరు మండలం గోళ్లముడిపాడు గ్రామంలో జఠిలంగా ఉన్న మురుగునీటి సమస్య కు పరిష్కారం లభించింది. మురుగునీటి కాల్వ త్రవ్వకాలను శుక్రవారం ఎంపిడిఓ అత్తోట దీప్తి పరిశీలించారు. దీర్ఘకాలిక సమస్య గా నిలిచిన కాల్వ త్రవ్వకాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించామని ఫలితంగా గ్రామానికి మురుగునీటి సమస్య తీరిందని ఎంపిడిఓ అన్నారు.

V స్మార్ట్ యాడ్స్

Insurance
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

LOANS
HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్.. ---------- సంప్రదించండి 9848667347

LOANS
పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

మస్కిటో డోర్స్ & విండోస్ చక్రిస్
మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

తక్కువధరకే ప్రకటనలు
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

LOANS
BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT : 9491624334

అమ్మబడును
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్న వీరులపాడు యస్.ఐ. హరిప్రసాద్

(విన్యూస్, వీరులపాడు) : తెలంగాణ రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని భారీగా ఎస్సై హరిప్రసాద్ పట్టుకున్నారు. కృష్ణాజిల్లా ఎస్.పి రవీంద్ర బాబు ఆదేశాల మేరకు, నందిగామ డీఎస్పీ రమణమూర్తి, ఆదేశానుసారం, నందిగామ రూరల్ సీ.ఐ. కె. సతీష్ ఆధ్వర్యంలో, ఆంధ్ర తెలంగాణ సరిహద్దు గా ఉన్న వీరులపాడు మండలం లోని, పెద్దాపురం, జయంతి, గూడెంమాధవరం, దొడ్డదేవరప్పాడు, పల్లంపల్లి, గ్రామాల్లో ఏర్పాటుచేసిన పోలీస్ అవుట్ పోస్టు వద్ద, వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో, జయంతి గ్రామ శివారులో, కారులో పలురకాల బ్రాండ్లు గల 27 ఫుల్ బాటిల్స్, 19 ఆఫ్ బాటిల్ మొత్తం 46.బాటిళ్ల మద్యాన్ని, స్వాధీనం చేసుకున్నారు. మద్యం తరలిస్తున్న వ్యక్తి, కంచికచర్ల మండలంలోని గనిఅత్కూరు గ్రామానికి చెందిన యర్రమాసు అవినాష్ గా గుర్తించారు. మద్యం తరలిస్తుండగా పట్టుకుని, కేసు నమోదు చేసి కారును సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.

ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా వీరనారాయణచారి

(విన్యూస్, మాచర్ల): పల్నాడు ఫోటో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా చెన్నుపల్లి వీరనారాయణచారి ఎకగ్రీవంగా ఏన్నికైనారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా విద్యాధరణి నరసరాజు, సెక్రటరీగా నాగూర్‌ఖాన్, ట్రెజరర్‌గా సుకుర్, గౌరవ సలహదారుగా జెబి ఉల్ల కమిటీ సభ్యులను ఏన్నుకోన్నారు. ఈ సందర్భంగా

అధ్యక్షులు వీరనారాయణచారి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ వృత్తి పరమైన ఆప్‌డేట్‌లో ఉండాలన్నారు. లౌక్ డౌన్ వలన ఉపాధి కోల్పోయిన ఫోటోగ్రాఫర్స్‌కి ప్రభుత్వం నెలకి రూ10వేలు భృతి ఇవ్వాలన్నారు.

పాత్రికేయులకు నిత్యవసరాలను అందించిన కెసిపి సంస్థ

(విన్యూస్, మాచర్ల): మాచర్ల పట్టణంలో పనిచేస్తున్న షుమారు 100 మంది పాత్రికేయులకు స్థానిక కెసిపి సంస్థ ఆధ్వర్యంలో అధికారులు నిత్యవసర సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ చౌదరి మాట్లాడుతూ కోవిడ్

విధులలో ప్రజలను చైతన్య పరుస్తూ విలేఖరులు పని చేయటం ఎంతో అభినందనీయమన్నారు. వారికి కెసిపి సంస్థ తరుపున తమ వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ డాక్టరు రామకోటయ్య, అధికారులు రామానుజాచారి, వెంటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల పట్టణంలో విచిత్రమైన పరిస్థితి

(విన్యూస్.పిడుగురాళ్ల): పిడుగురాళ్ల పట్టణంలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది కరోనా పాజిటివ్ గా ఒక్కకేసు కూడా లేకపోయినా రైల్వేస్టేషన్ రోడ్డుని రెడ్ జోన్ గా ప్రకటించారు అనుమానిత దాచేపల్లి కి చెందిన వ్యక్తికి 14 రోజుల క్వరెంటైన్ తర్వాత రెండు మూడు సార్లు పరీక్షలు చేసినా నెగిటివ్ రావటంతో ముడురోజులక్రితం అతనిని

దాచేపల్లి లోని అతని ఇంటికి పంపించారు కానీ రైల్వేస్టేషన్ రోడ్డుని రెడ్ జోన్ నుంచి తొలగిచకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. రైల్వేస్టేషన్ రోడ్డు లో sc,st, bc,మైనార్టీ కులాలకు సంభందించిన వారుఅధికంగా వున్నారు. వారు రోజువారీ కూలి పనులుచేసుకుంటేగాని పూటగడవని పరిస్థితి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ పస్తులుండే పరిస్థితి నెలకొంది దయచేసి ఈవిషయం అర్థం చేసుకోవలని సంభందిత గౌరవ పెద్దలను వేడుకొంటున్న పిడుగురాళ్ల పట్టణ ప్రజలు.

కర్నాటక తరహాలో లాక్‌డౌన్ పిరియడ్‌లో విద్యుత్ చార్జీలను రద్దు చేయాలి-డాక్టరు రామచంద్రారెడ్డి

(విన్యూస్, మాచర్ల): కర్నాటక తరహాలో లాక్‌డౌన్ పిరియడ్‌లో విద్యుత్ బిల్లులను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ రామచంద్రారెడ్డి ఎపి ప్రభుత్వం డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కరెంట్ బిల్లులను

చూస్తున్న ప్రజలు ప్రభుత్వ తీరుపై ఆగ్రహంగా ఉన్నారని వివరించారు. కరోనా వైరస్ కట్టడిలో బాగంగా ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ సమయంలో ప్రజలందరు ఉపాధి కోల్పోయి ఇక్కట్లు పడుతుంటే ప్రభుత్వం బిల్లులు పెంపు చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరుగు రాష్ట్రమైన కర్నాటక ఇప్పటికే రెండు నెలల కరెంట్ బిల్లులను రద్దు చేసిన అంశంను ఎపి ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఇదె తరహాలో లాక్‌డౌన్‌లో ఉపాధిలేక, ఆదాయం లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ప్రజలపై భారం వేయకుండా లౌక్‌డౌన్ సమయం వరకు విద్యుత్ బిల్లులను ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. నిరసనలో పట్టణ అధ్యక్షులు నట్టువ రాధక్రిష్ణా, జివి సత్యనారాయణ, షేక్ షకీర్‌ఆలీ, గౌరి ప్రసాదు, రాజు తదితరులు పాల్గొన్నారు.

యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో నిత్యవసరాలు పంపిణి

(విన్యూస్, మాచర్ల): పురపాలక సంఘం, కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పలువురు కాంట్రాక్ట్ కార్మికులకు దుర్గి మండల యు.టి.ఎఫ్, జన విజ్ఞాన వేదిక, సిఐటియు శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యవసర సరుకులను పంపిణి చేశారు. స్థానిక

సిఐటియు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజికి సేవా కార్యక్రమాలలో బాగంగా పేద కార్మికులకు సరుకులను పంపిణి చేయటం అభినందనీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కోల్పోయిన పేద కార్మికులకు, కోవిడ్ విధులలో పని చేస్తున్న దిగువ స్థాయి ఉద్యోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు బోనస్‌లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గి, మాచర్ల మండల యుటిఎఫ్ నాయకులు, సిఐటియు నాయకులు బండ్ల మహేష్, ఎన్.లక్ష్మయ్య, కోటా నాయక్, జెవికెఎస్ ప్రసాదు, ఎం గోవింద్, ఎ శ్రీనివాసరావు, బిబి శ్రీనివాస్, ఎ నాసర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీపీఐ ఆధ్వర్యంలో కూర గాయలు పంపిణీ

(విన్యూస్ , పొన్నూరు) : కరోనా వలన లాక్ డౌన్ అమలు చేస్తున్న గత 55 రోజులు గా కష్టాలు కడలిలో కొట్టు మిట్టాడుతున్న పేదలకు సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆపన్న హస్తం అందించారు. స్థానిక పాత పొన్నూరు లోని నిరుపేదలకు కూరగాయలు మరియు బియ్యం పంపిణీ చేశారు. ఏఐటీయూసీ నాయకులు సాతులూరి రమేష్, అరే టి రామారావు, బావ

య్య,కోటి, రాజు, నిమ్మకాయల వెంకటేశ్వర్లు, ముళ్ళ మరియ దాసు, సుగుణ, తదితరులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు మాట్లాడుతూ వలస కూలీలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం అవలంభిస్తోందని విమర్శించారు. పనులు లేక అర్ధాకలితో అల్లాడుతున్న రైతు కూలీలకు జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు.

పోలీసులు ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ భోజనం ఏర్పాటు

(విన్యూస్, పులివెందుల) : కరోనా వైరస్ వ్యాప్తి నివారణలో భాగంగా వేంపల్లి పట్టణంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు మరియు ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బందికి శుక్రవారం మధ్యాహ్నం పోలీసు స్టేషన్ నందు అలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్

వి.రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ ప్రదీప్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వి.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వేంపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు సుభాష్ చంద్రబోస్, తిరుపాల్ నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ పాస్టర్ల కుటుంబాలను ఆదుకోవాలి - కష్ట కాలంలో పేద పాస్టర్లకు గౌరవ వేతనం అందించి సహాయ పడాలి - పాస్టర్ పి.మహేష్

(విన్యూస్, కడప) : బిల్టప్ సమీపంలో బుడగ జంగం కాలనీ న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీ డైరెక్టర్ పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ గార్లు శుక్రవారం మాట్లాడుతూ దైవ సేవకులు దేవుని మీద ఆధారపడి జీవనం చేస్తూ ప్రజలకు సమాజ సేవ, దైవ సేవ

అందిస్తున్న సందర్భంలో కరోనా మహమ్మారి వల్ల ప్రభుత్వ నియమాలకు లోబడి 50 రోజులు పైబడి దేవుని మందిరాలు మూత వేయబ డినందున ఇండిపెండెంట్ పాస్టర్ల కుటుంబాలు కష్టాలలో ఉన్నారని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఇచ్చిన హామీ ఏప్రిల్ నెలలో అమలు పరుస్తానన్న గౌరవ వేతనం ఈ కష్ట కాలంలో ప్రభుత్వం 5 వేలు సహాయం అందించి పేద పాస్టర్ల ను ఆదుకొని అండగా నిలబడి తక్షణమే మూత వేయ బడిన దేవుని ఆరాధించే మందిరాలు త్వరగా తెరుచుకొనులాగునా, కరోనా నియంత్రనై , ప్రజల క్షేమం కొరకు, యదావిధిగా చర్చిలలో ప్రార్థనలు చేసుకునే విధంగా ప్రకటన అమలు పరిచులగునా దేవుడు సహాయ పడాలని ప్రార్థనలు చేశారు. ఈ విషయంపై సీఎంకి, జిల్లా కలెక్టర్ కి, కమిషనర్ కి,ఎస్పీకి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కుటుంబ సభ్యులు పి.రవితేజ, శాంతి రాజు, లీలావతి, రోజా పాల్గొన్నారు.

43వ రోజుకు చేరిన మహా అన్నదాన కార్యక్రమం

(విన్యూస్, మచిలీపట్నం) : కొండవీటి రామకృష్ణ ఆధ్వర్యంలో 43వ రోజుకు చేరుకున్న మహాఅన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 200 మందికి చక్కటి ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముందుకు

వచ్చిన ఇండియన్ గ్యాస్ డీలర్ బచ్చు నాగమల్లేశ్వరరావు అండ్ సన్స్ ఆర్థిక సౌజన్యంతో మహా అన్నదానం కార్యక్రమం జరిగింది. నాగ మల్లేశ్వర కుమారుడైన కుటుంబరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిరుపేదలు అన్నదాత సుఖీభవ అని ఆశీర్వదించారు.

హమాలిలకు సాయం

(విన్యూస్, మచిలీపట్నం) : కరోనా విపత్తులో అన్ని వర్గాలు అతలాకుతలం అయ్యాయని, ఈ విపత్కర పరిస్థితుల నుండి బయట పడేందుకు ప్రతి ఒక్కరు తమ పరిధి మేరకు సాయం అందించాలని ఆర్‌కె గ్రూప్ అధినేత బండి రామకృష్ణ అన్నారు. వీవీఎస్ హోటల్స్, ఆర్కే హోటల్స్ సంయుక్తంగా నిత్యావసర సరుకులు కాయగూరలు మచిలీపట్నం బస్టాండ్ లో హమాలిలు లకు పంపిణీ చేశారు.

ట్యాక్సీ డ్రైవర్లను ఆదుకోవడం అభినందనీయం : డిఎస్‌పి

కరోనా లాక్‌డౌన్‌లో పనులు లేక ఖాళీగా ఉన్న ట్యాక్సీ డ్రైవర్లను ఆదుకోవడం అభినందనీయమని కృష్ణా జిల్లా స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి దర్మేంద్ర అన్నారు. వివిఎస్ హోటల్స్, ఆర్కే హోటల్స్ నిత్యవసర సరుకులు , కాయగూరలు తోట నర్సయ్య టాక్సీ స్టాండ్ డ్రైవర్స్‌కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీవీఎస్ హోటల్స్ అధినేత వేమూరి వెంకట రమేష్, వేమూరి ఈశ్వర్, సుహాన్, ఆర్కే హోటల్స్ అధినేత బండి రామకృష్ణ చేతుల మీద పంపిణీ చేశారు.

కడప జిల్లాలో గ్రామ వాలంటీర్ ఆత్మహత్య కలకలం

(విన్యూస్, పులివెందుల) : కడప జిల్లాలో గ్రామ వాలంటీర్ ఆత్మహత్య కలకలం రేగింది. జిల్లాలోని ఎర్రముక్కపల్లి గ్రామ వాలంటీర్ గా పనిచేస్తున్న సురేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనంతరం కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని గమనించగా అప్పటికే మృతి చెందాడు. ఆత్మహత్యపై సురేష్ బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. అయితే కుటుంబ కలహాల , నేపథ్యంలోనే ఆత్మహత్య చేసుకున్నారంటూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సురేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు. వాలంటీర్ గా ఎంతో చురుగ్గా సేవలందించిన సురేష్ ఇలా ఆత్మహత్యకు పాల్పడటంపై తోటి వాలంటీర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులను ఆదుకోవాలి:జక్కా.

(విన్యూస్ , పొన్నూరు) : వ్యవసాయం దాని అనుబంధ రంగాల వారిని ప్రభుత్వం ఆదుకోవాలని పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ కోరారు.

వ్యవసాయం అనుబంధ రంగాల ఉన్నతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బ తీస్తున్నాయని నిరసన తెలిపారు గత రెండుమాసాలుగా ప్రపంచమంతా లక్డౌన్లో ఉంటె ఒక్క వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలే ప్రజల ఆకలిని తీర్చాయని గుర్తుకు తెచుకోవాలంన్నారు. అటువంటి వ్యవసాయం అనుబంధ రంగాలను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. శుక్రవారం జక్కా శ్రీనివాస్, కిషోర్ మిత్రబృందం ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని చేబ్రోలు మండలం మంచాల గ్రామంలోని సుమారు 100 మంది నిరుపేదలకు కూరగాయలు పంపిణి చేసారు. ఈకార్యక్రమంలో చేబ్రోలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండలినేని కోటయ్య, చేబ్రోలు మండల కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి భారతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి జగన్ ..... వెలివేల చినబాబు

(విన్యూస్, బంటుమిల్లి): అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి , జననేత జగన్ అనుక్షణం రైతుల కోసం ఆలోచిస్తారని , రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని , ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లాక్ డౌన్ తో అస్తవ్యస్తమైన జగన్ మాటతప్పలేదని అన్నామాట ప్రకారం రైతులా ఖాతాల్లో మే నెలలో వేయవలసిన రైతు బరోసా సొమ్ములు వేశారని వైసిపి రాష్ట్ర యువజన విభాగం ప్రదాన కార్యదర్శి , బంటుమిల్లి మండల ఎంపీపీ అభ్యర్థి వెలివేల చినబాబు అన్నారు . శుక్రవారం మండలం లొని పెందుర్రు గ్రామ రైతులు మండల పార్టి అధ్యక్షులు మలిశెట్టి రాజబాబు అధ్వర్యంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు

. శుక్రవారం మలిశెట్టి రాజబాబు పుట్టిన రొజు సందర్భముగా వైసిపి శ్రేణులంతా కలిసి కేకు కటింగ్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో చినబాబు మాట్లాడుతూ రైతులందరికీ ఈ రొజు అక్కడ ముక్యమంత్రి స్విచ్చు నొక్కగానే రైతు బరోసా పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా వారి ఖాతాల్లో 5500 నగదు జమ అయ్యిందని పూర్తి పారదర్శక విధానంలో ఈ రైతు బరోసా పథకం అమలు అవుతుందని , రాష్ట్ర ప్రభుత్వం అనుక్షణం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో మండల మహిళ కన్వీనర్ జమాయమ్మ , ఏఎంసీ వైస్ చైర్మన్ పాలడుగుల బాబురావు ,గౌరి బాల, పట్టపు బుజ్జి , నాంచారమ్మ , బోడావుల గాంధీ , చోడవరపు రాధాకృష్ణ , పాము పుష్ప , పత్తి గాంధీ , కొప్పర్తి సుబ్బారావు , కొల్ల శేకర్ , పత్తి బాస్కర్రావు , కొల్ల లోకేష్ , ఒడిమి చిన్నారి బాబు , పెపెటి విరబాబు , పల్లికొండ శివ , అర్జ మంచి , బట్టు హరిశ్ తదితరులు పాల్గొన్నరు .....

కరోనా పై అవగాహన కల్పించడానికి కార్పోరేట్ సంస్థలు ముందుకు రావడం అభినంధనీయం:కార్తిక్

(విన్యూస్, విజయవాడ) : కోవిడ్ 19 వైరస్ పై ప్రజలకు అవహగన కలిపించటానికి కొన్ని కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం వారితో కలిసి తమ సంస్థ పనిచేయటం సంతోషంగాఉందని అని క్రియేటివ్ 54 సంస్థ ప్రతినిధి కార్తిక్ అన్నారు.విజయవాడ లబ్బిపేట లోని క్రియేటివ్ 54 సంస్థ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర మరియు తెలంగాణ తెలుగు రాష్ట్రాల్లో కార్పొరేట్ సంస్థల కలిసి వివిధ రకాలుగా ప్రజలకు కోవిడ్ 19 వైరస్ నుండి ఎలా కాపాడుకోవాలి అలాగే తమతో పాటు ఇతరాలకు వ్యాధి అంటకుండా జాగ్రత్తలు పై లఘు చిత్రాలు,కరపత్రాలు మరియు సెలబ్రిటీలు మరియు ప్రముఖుల తో కార్యక్రమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే లాక్ డౌన్ నేపథ్యంలో ఆహారం అందక ఇబ్బందులు పాడుతున్నవారిని ఆదుకుంటామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పనితీరు చాలా బాగుంది అని అన్నారు ఈ సమావేశంలోసంస్థ డైరెక్టర్ సుమంత్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

(విన్యూస్, నెల్లూరు) : రాష్ట్ర ప్రభుత్వం అందచేసిన ఆరోగ్య శ్రీకార్డులను శుక్రవారం వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా స్థానిక ఎంపీడీఓ నారాయణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేయడం జరిగింది. మండలానికి మొత్తం 10,800 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరయ్యాయని, ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్ రెడ్డి

పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు వాలంటీర్ల ద్వారా ప్రతి ఒక్కరికి వీటిని త్వరితగతిన అందించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీలా రాజ్ కుమారి, శ్రీనివాసులునాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆత్మకూరు గణేష్, ఉడతా పుల్లయ్య, రామకృష్ణారెడ్డి, నరసారెడ్డి పంచాయతీ కార్యదర్శి రామయ్య, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు వివాహిత మృతి...

(విన్యూస్ , మర్రిపాడు) : మర్రిపాడు మండల పరిధిలోని బెడుసు పల్లి గ్రామానికి చెందిన మంచాలనాగమణి (25) గురువారం పాము కాటుతో మృతి చెందినట్లు ఎస్ ఐ పి.వీరనారాయన తెలిపారు. నాగమణి ఇంటి వద్ద పనులు చేసుకొని బహిర్భుమికి వెళ్లే సమయంలో పాము కాటు వేసిందని తన బంధువులు తెలిపారు ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందు తూ మృతి చెందిందన్నారు.మండల తహసీల్దారు,ఎస్.ఐ సమక్షంలో సమపంచనామా నిర్వహించి పార్థివ దేహాన్ని తమ బంధువులకు అందజేశారు.మృతురాలి వెంట భర్త వెంకటేష్ ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరణరాయన తెలియజేశారు.

విధులు నిర్వహిస్తున్న అన్నిశాఖల కు హోమియో మందులు: ఓ ఎస్డి అనీల్ కుమార్ రెడ్డి

(విన్యూస్ , పులివెందుల) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ కమీషనర్ ఉషా కుమారి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం లో కోవిడ్ 19 ధీటుగా ఎదుర్కొనే దానికోసం మానవుని శరీరం లో వ్యాధి నిరోధక శక్తి ని పెంచడం కోసం... ఆర్సెనిక్ ఆల్బమ్ 30 అనే హోమియో మందును రెండో దపా...

బూస్టర్ డోస్ నియోజకవర్గం లోని ప్రజల కొరకు పులివెందుల పట్టణం లోని ఓయస్ డి కార్యాలయంలో ఓ యస్ డి అనీల్ కుమార్ రెడ్డి కి కడప ప్రాంతీయ ఉప సంచాలకులు డాక్టర్ కుమార్ బాబు, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సురేంద్ర రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్. నాగముని నాయక్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా అందజేశారఈ సందర్భంగా ఓ యస్ డి అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అందజేసిన ఈ హోమియో మందులను... వైద్య, పోలీస్, పంచాయతీ తదితర సిబ్బంది కి, వాలంటీర్ లకు అందేలా చేయాలని అధికారులకు అయన సూచించారు

ఈ కార్యక్రమం లో డాక్టర్ జవహర్ రెడ్డి, డాక్టర్. అర్చన, డాక్టర్. గురు కీర్తి, వైద్య సిబ్బంది రాజగోపాల్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పంజా విసురుతున్న కొవిడ్... నెల్లూరుజిల్లాలో కొత్తగా 14 కేసులు... ముగ్గురు డిశ్చార్జ్.

(విన్యూస్, నెల్లూరు) : నెల్లూరుజిల్లాలో కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తుంది. మొదట్లో ఒకటి రెండుగా కేసులు నమోదు కాగా ఢిల్లీలో జరిగిన మర్కజ్ ప్రార్ధనలతో కేసుల తీవ్రత పెరిగింది. నిన్న మొన్నటి వరకూ మర్కజ్ ప్రార్ధనలకు వెళ్లి వచ్చిన వారు క్రమేణా కోలుకుని డిశ్చార్జ్ అవుతున్న తరుణంలో కోయంబేడు మార్కెట్ కలకలం రేపింది. కోయంబేడు రూపంలో జిల్లాపై మరో సారి కరోనా విరుచుకుపడింది. గత రెండు రోజులుగా జిల్లాలో పదుల సంఖ్యలో కరోనా కేసులు నమోదవుతున్నాయి. కొత్తగా నమోదవుతున్న కేసులతో అధిక శాతం కోయంబేడు మార్కెట్ కు సంభంధాలు ఉన్నవే. తాజాగా శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసిన బులెటిన్ లో జిల్లాలో కొత్తగా 14 పాజిటివ్ కేసులు నమోదైనట్లు నిర్ధారించారు. 14కేసుల్లో 8కేసులు కోయంబేడు మార్కెట్ తో సత్సంబంధాలు ఉన్నవేనని తేల్చారు. తాజాగా కేసులతో జిల్లాలో పాజిటివ్ కేసుల సంఖ్య 140కి చేరింది. కొత్తగా ఇవాళ ముగ్గురు కరోనా బాధితులు పూర్తిగా కోలుకులు డిశ్చార్జ్ అయినట్లు వెల్లడించారు. జిల్లాలో డిశ్చార్జ్ అయిన వారు 81 మంది కాగా ముగ్గురు మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 56గా ఉంది. మరో వైపు రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య 2156కి చేరాయి. తాజాగా శుక్రవారం 57 కొత్తకేసులు నమోదైనట్లు రాష్ట్ర కొవిడ్ నోడల్ అధికారి ప్రకటించారు

జాతీయ ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగాసీతారాములు

(విన్యూస్, కొత్తగూడెం) : ఈరోజు కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం గరీబ్‌పేట గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగాసీతారాములు ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ తుంపురు. వెంకన్నతో మాట్లాడుతూ జాతీయఉపాధి హామికూలీల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభుత్వం నిర్ణయించిన కూలీరేట్లు గిట్టుబాటు కావడంలేదని తక్షణమే కూలీరేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేసారు, ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాలలో కనీస సౌకర్యాలు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఎండలు విపరీతంగా పెరుగుతుండుట వలన వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించాలని , కూలీలు సేద తీరటానికి అవసరమున్న చోట టెంటులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.భౌతిక దూరం పాటించాలని, మాస్కులు ధరించాలి అని కోరారు. అలాగే 450 మందికి మజ్జిగ ప్యాకేట్లు అందజేశారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు గరీబ్‌పేట %వీజ్ఞ్ఎ% కసనబోయిన భద్రం భిక్షపతి వీరమల్లు, ఆబీద్? భద్రం కరీంపాషా లక్మణ్ సైదులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు

గండి క్షేత్రం లో ప్రారంభమైన హనుమజ్జయంతి ఉత్సవాలు

(విన్యూస్, పులివెందుల) : కడప జిల్లా చక్రాయపేట మండలం లోని గండి క్షేత్రంలో రాష్ట్రంలో ప్రఖ్యాతి చెందిన పుణ్యక్షేత్రమైన శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి ఉత్సవాలు నిరాడంబరంగా ప్రారంభమ య్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ఆధ్వర్యంలో ఆలయ ఈవో పట్టణ గురు ప్రసాద్ పర్యవేక్షణలో సాంప్రదాయబద్ధంగా శాస్త్రోక్తంగా ఈ వేడుకలను భక్తులు లేకుండా నిర్వహించారు వేడుకల్లో భాగంగా మొదటిరోజు ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు.

వేంపల్లి లో కరోనా వైరస్ గురించి అవగాహన కార్యక్రమం

(విన్యూస్, పులివెందుల) :లాక్‌డౌన్‌లో భాగంగా శుక్రవారం 4వ ఎంపీటీసీ పద్మా. జయ లక్ష్మి దేవి, పద్మా. రెడ్డి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వేంపల్లె పట్టణంలోనీ గాంధీ రోడ్డు, తిరుమల హల్ , గరుగు వీధి, నూర్జహాన్ హల్ ఏరియా వీధి లో గ్రామ సచివాలయం – 3 మరియు 7 వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సామాజిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించి కరోనా వైరస్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం కర పత్రాలను పంపిణీ చేసి ప్రతి ఇంటికి బ్లీచింగ్ పౌడర్ ను ఇవ్వడం జరిగింది. సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని నీటిలో కలిపి ప్రతి ఇంటి దగ్గర పిచికారీ చేశారు. పద్మా. జయ లక్ష్మి దేవి, పద్మా. రెడ్డి రాజ్ కుమార్ మాట్లాడుతూ కరోనా వైరస్ వ్యాప్తి నిరోధక చర్యల్లో భాగంగా ప్రతి ఒక్కరూ ఈ వైరస్ గురించి అవగాహన కలిగి ఉండాలని, రోజుకు కనీసం ఐదు లేదా ఆరు సార్లు చేతులు శుభ్రంగా కడుగుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్సీపీ పద్మా. రెడ్డి రాజ్ కుమార్, పద్మా. ప్రవీణ్ కుమార్, పద్మా. సంపత్ కుమార్ మరియు వాలంటీర్లు తేజా, లహరి మమతా, కే వి లక్ష్మి దేవి , తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల కు, పోలీసులకు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ నాయుడు అన్నదానం

(విన్యూస్, పులివెందుల) : ఆకలితో ఉన్నవారికి కడుపునిండా భోజనం పెట్టడం కంటే మరో గొప్ప ఉపకారం ఈ ప్రపంచంలో మరేదీ లేదని, అన్నదానం నిర్వహించడం మనకు పూర్వజన్మ సుకృతం లాంటిదని, అందులోనూ, కరోనా కష్టకాలంలో ఇబ్బందులు పడుతున్న వారికి ఆహారం సమకూర్చడం మనందరి కర్తవ్యం అని పట్టణ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

కోవిడ్ –19, కారణంగా లాక్ డౌన్ మొదలైనప్పటి నుండి, పులివెందుల పట్టణంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు , పోలీసులకు, ఆర్టీసీ కార్మికులకు వైయస్ మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం లో భాగంగా, నేడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఓటి కుంట గంగాధర్ నాయుడు గారి సహకారంతో మున్సిపల్ మస్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని , వైఎస్. మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వల్లెపు వరప్రసాద్ ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్లో నాయుడు గారి సహకారంతో పోలీసులకు, విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులకు మధ్యాహ్న భోజన సౌకర్యం, మరియు రాత్రికి అల్పాహార భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ మేనేజర్ గంగాధర్ రెడ్డి, కోడి రమణ, వికలాంగుల సంఘం రఘునాథరెడ్డి , చెన్నకృష్ణారెడ్డి, చిన్నకుడాల మహేష్, వెంకటనాథరెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థులు సిద్దయ్య, కిషోర్ ,డేనియల్ , ఎర్రగుడిపల్లె యూత్ ప్రతాప్, సురేంద్ర, ప్రసాద్,అబ్దుల్లా,ఎస్ ఐ గోపీనాథ్ రెడ్డి ,ఏ ఎస్ ఐ స్వామి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279